




# మనం

నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 4 | ఫిబ్రవరి | 2026 | పేజీలు 6 | www.manamepaper.com


### 5సార్లు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన

# నా నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోలేనిది

## ప్రతి విద్యార్థిలో నా కొడుకును చూసుకుంటా..

- ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు ఐతే సంతోషిస్తా
- అందుకే ప్రతీక్ పేరు మీద ప్రభుత్వ స్కూళ్లు,కాలేజీలు నిర్మిస్తున్న
- పట్టణంలోని 18 ప్రభుత్వ స్కూల్స్ ను నాణ్యమైన మోడల్ స్కూల్స్ గా మారుస్తా
- నల్లగొండను హైదరాబాద్ లాంటి నగరంగా తీర్చిదిద్దుతా
- 48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఒప్పించి అధిక నిధులు తెస్తా
- ఎన్నికల ప్రచారంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



నల్లగొండ– ఫిబ్రవరి 3( మనం ప్రతినిధి) : నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థుల తరుపున రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ

- మిగతా 2వ పేజీలో..



### పేట పుర పీఠంపై గులాబీ

# జెండా ఎగరేస్తాం

- ఉభయ కమ్యూనిస్టు పార్టీల మద్దతు
- సమన్వయంతో సీట్లను సర్దుబాటు చేశాం
- కాంగ్రెస్ బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం
- పట్టణ అభివృద్ధి టిఆర్ఎస్ గెలుపు గీటురాయి
- మీడియా సమావేశంలో మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి

2

సూర్యాపేట మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జోష్యం చెప్పారు.సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ఎస్ అభ్యర్థుల జాబితా విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...గెలుపు గుర్రాలకే గులాబీ పార్టీ టికెట్లు అందజేశామని సీట్ల ఎంపికలో అందరికీ సమన్యాయం సహకరించిన మాజీ మున్సిపల్ ఛైర్మన్లకు సీనియర్లకు, ప్రతీ ఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు.

– సూర్యాపేట ఫిబ్రవరి 03 (మనం ప్రతినిధి)

### ఎన్నికల నిర్వహణకు

# పటిష్ట చర్యలు

## మున్సిపల్ ఎన్నికల చట్టాలపై పోలీస్ సిబ్బందికి లీగల్ అవగాహన

### పుర ఎన్నికల భద్రతపై డీజీపీ వీడియో కాన్ఫరెన్స్

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా నేపథ్యంలో మున్సిపాలిటీ ఎన్నికల భద్రతపై రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీసు కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ నరసింహ .జిల్లాలోని పోలీసు అధికారులతో కలిసి పాల్గొన్నారు.



సూర్యాపేట ఫిబ్రవరి 03 (మనం ప్రతినిధి) : ఎన్నికలను పూర్తి శాంతియుతంగా, స్వచ్ఛంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి స్థాయి పోలీసు అధికారి పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని డీజీపీ ఆదేశించారు. గత అనుభవాలు దృష్టిలో ఉంచుకుని పని చేయాలని గత ఎన్నికల్లో నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగార్స్ ను ముందస్తు బైండోవర్

- మిగతా 2వ పేజీలో..

# కోదాడలో 3 వార్డులు ఏకగ్రీవం

### కోదాడలో అంబరాన్ని అంటుతున్న సంబరాలు

కోదాడ, ఫిబ్రవరి 03(మనం న్యూస్): పట్టణ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ 31 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, 11 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వరపల్లి మల్లీశ్వరి, 21వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వార్డులలో అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు

- మిగతా 2వ పేజీలో..

# నా నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోలేనిది

మొదటి పేజీ తరువాయి

కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో అడుగడుగునా మంత్రికి నల్లగొండ పట్టణ ప్రజలు నీరాజనం పలికారు. మంచి చెడులో అండగా నిలిచే కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉంటామని ప్రతినబూనారు. మంత్రి ప్రచారంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. మొదట చర్లపల్లి (15)వ డివిజన్ అభ్యర్థి పెరిక నాగరాజు,మర్రిగూడ 14 డివిజన్ అభ్యర్థి బొజ్జ శంకరయ్యకు మద్దతుగా చర్లపల్లి బొడ్రాయి చౌరస్తా వద్ద ప్రచారం నిర్వహించారు. అనంతరం 12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి మామిడి కార్తీక్,27 డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి సట్టు నాగమణి శంకర్, 28వ డివిజన్ అభ్యర్థి గుండబోయిన పుష్పలత వెంకన్న, 29వ డివిజన్ అభ్యర్థి గులాబ్ మహమ్మద్ షఫిక్, 26వ డివిజన్ అభ్యర్థి అసిమా సుల్తాన్( బషీర్ ),30 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి మారగోని నవీన్ గౌడ్ తరపున విస్తృత ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ నుండి కార్పొరేషన్ గా మార్చితే జరిగే లబ్ధి,కార్పొరేటర్లు,కొత్త మేయర్ వస్తే జరిగే అభివృద్ధి,సంక్షేమం పై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ ప్రజలతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగ ప్రసంగం చేశారు. 5సార్లు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన నా నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోలేనిదనీ,నల్లగొండ ప్రజలతో నాది విడదీయని ఆత్మీయబంధమన్నారు. నల్లగొండ నే నా ఇల్లు నల్లగొండ నే నా ప్రాణం... నల్లగొండ నే నా కుటుంబం.. నల్లగొండ నే నా జీవితమని,పేదప్రజల మధ్యలో ఉండడం నాకిష్టం" అని మంత్రి పేర్కొన్నారు. పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా తట్టుకోననీ,ప్రతి విద్యార్థిలో తన కొడుకును చూసుకుంటా..వారు ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు ఐతే సంతోషిస్తానని చెప్పారు. అందుకే ప్రతీక్




పేరు మీద ప్రభుత్వ స్కూళ్లు,కాలేజీలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించానని,పట్టణంలోని 18 ప్రభుత్వ స్కూల్స్ ను నాణ్యమైన విద్యను అందించే మోడల్ స్కూల్స్ గా మారుస్తానని తెలిపారు. తన చివరి శ్వాస వరకు పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తానని, నల్లగొండను..హైదరాబాద్ లాంటి నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. 48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి క్లీన్ స్వీప్ చేస్తే..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఒప్పించి అధిక నిధులు తెస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరవేస్తానని,అభివృద్ధిలో నల్లగొండను నెంబర్ వన్ గా నిలుపుతానని అన్నారు. సన్న బియ్యంతో పేదవాడి ఆకలితీర్చడమే నిజమైన ఇందిరమ్మ రాజ్యంమని,10ఏళ్లు అధికారంలో ఉన్న వాళ్ళు కనీసం రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పేరిట కాలయాపన చేశారనీ, ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లతో ఒక్కో ఇంటికి 5లక్షల ఆర్థిక సాయం చేస్తూ..పేదవాడి సొంతింటి కల నిజం చేస్తున్నామని తెలిపారు.ఓటు కోసం ప్రతి పక్షాలు చెప్పే మాయమాటలు నమ్మవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు..వారికి ఓటు వేస్తే వృధానే అవుతుందని,నా దగ్గరికి మీ సమస్యలు తీసుకువచ్చే కాంగ్రెస్ కార్పొరేటర్లను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లల చదువుకు,వైద్యానికి, ఏ ఆపద వచ్చిన ఆర్థిక సాయం చేయమని నా దృష్టికి తెచ్చే చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ కార్పొరేటర్లును గెలిపిస్తే..5ఏళ్ల పాటు నల్లగొండ పట్టణ అభివృద్ధి నేను చూసుకుంటానని మంత్రి భరోసానిచ్చారు. తాను ఉండగా నల్లగొండలో శాంతి భద్రతలకు విఘాతం కలుగదనీ,అన్ని వర్గాల ప్రజలు తన వాళ్లే అని మంత్రి పునరుద్ఘాటించారు. కులం,మతం బేదం లేకుండా అభివృద్దే లక్ష్యంగా సాగుదామని,అందుకు నల్లగొండ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు పలకాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ హఫీజ్ ఖాన్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి,12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా మామిడి కార్తీక్,27 డివిజన్ అభ్యర్థి సట్టు నాగమణి శంకర్,28వ డివిజన్ అభ్యర్థి గుండబోయిన పుష్పలత వెంకన్న, 29వ డివిజన్ అభ్యర్థి గులాబ్ మహమ్మద్ షఫిక్, 26వ డివిజన్ అభ్యర్థి అసిమా సుల్తాన్( బషీర్ ),30 వ డివిజన్ అభ్యర్థి మారగోని నవీన్ గౌడ్, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించాలి



మునుగోడు ఫిబ్రవరి 03(మనం న్యూస్) : మండల పరిధిలోని పులిపలుపుల గ్రామంలో మంగళవారం రోజున మండల వ్యవసాయ అధికారిని ఎస్ పద్మజ వరి, మిర్చి , టమాట, మొక్కజొన్న పంటలను పరిశీలించారు, రైతులు ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎరువులు, పురుగుమందులను తక్కువ మోతాదులో వాడుతూ కొంత పశువుల ఎరువును పంటల్లో వాడుకోవడం వలన పంటల నాణ్యత పెరుగుతుందని, తను పండించిన టమాటాలకు సేంద్రియ పద్ధతి వల్ల రుచి పెరిగి వినియోగదారుల నుండి ఎక్కువ ధర లభిస్తుందని తెలిపారు,సేంద్రియ వ్యవసాయం వలన ఖర్చు తగ్గడమే కాకుండా, పంటల నాణ్యత పెరుగుతుందని, భూమి, నీరు, వాయు కాలుష్యం తగ్గుతుందని తెలియజేశారు.అధికంగా యూరియా, కాంప్లెక్స్ ఎరువులు పురుగు మందులు కలుపు మందులు అధికంగా వాడడం వలన నిజంగానే దిగుబడి పెరుగుతుందా లేదా అన్నది రైతులు ఒకసారి పునరాలోచించుకోవాలని తెలియజేశారు. ప్రతి రైతు తనకున్న ఎకరాలలో కనీసం ఒక ఎకరం అయినా సేంద్రియ పద్ధతిలో పండిస్తూ ఆ ఉత్పత్తులని తన కుటుంబం వరకైనా వినియోగించుకోవాలని, వారి ఆరోగ్యం కోసమైనా ఆ రైతు కుటుంబం వరకైనా సేంద్రియ సేంద్రీయ పద్ధతిలో పండించుకోవాలని విజ్ఞప్తి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో. వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. నరసింహ, రైతులు ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, జ్యోతి, ఖమ్మంపాటి కుమార్, వరగంటి అంజయ్య, వరగంటి వెంకటయ్య, పాపయ్య, తదితరులు, పాల్గొన్నారు.

# పేట పుర పీఠంపై గులాబీ జెండా ఎగరేస్తాం

సూర్యాపేట ఫిబ్రవరి 03 (మనం ప్రతినిధి) : కాంగ్రెస్ కు మున్సిపల్ ఎన్నికల ద్వారా తగిన బుద్ధి చెప్పేందుకు పట్టణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. మహనగరాలకు దీటుగా సూర్యాపేటను అన్ని రంగాల్లో తీర్చిదిద్దామని పరిశుభ్రంగా ఉన్న పట్టణాన్ని రెండేళ్లలో ఆగం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.2014 కు ముందు తరువాత అన్న రీతిలో సూర్యాపేటలో అభివృద్ధి జరిగిన విషయం మర్చిపోకూడదని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారమే సూర్యాపేటను జిల్లాగా ఏర్పాటు చేశామని అంతేకాకుండా నూతన జిల్లాకు మెడికల్ కాలేజ్, కలెక్టరేట్, జిల్లా పోలీస్ కార్యాలయం మహాప్రస్థానం ఇలా అనేక అభివృద్ధి ఫలాలు అందుబాటులోకి తెచ్చామని. రోడ్లు, సెంట్రల్ లైటింగ్, ట్యాంక్ బండ్, బోటింగ్, పార్కులతో ఆహ్లాదాన్ని పెంచిన ఘనత కారు పార్టీ ప్రభుత్వానిదే అని అన్నారు. అన్ని రంగాల అభివృద్ధితో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుకున్నామని. కారు గుర్తు గులాబి అభ్యర్థి గెలిస్తేనే మరింత అభివృద్ధి సాధ్యం అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం అని వచ్చిన నిధులను వాపస్ పంపిన దుర్మార్గం కాంగ్రెస్ పార్టీ దేనని ధ్వయబట్టారు. సూర్యాపేటలో దౌర్జన్యాలకు మాత్రం డోకా లేకుండా అరాచకాలు ప్రజలంతా అవునూ వాళ్లిద్దరూ ఒక్కటయ్యారట అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇద్దరొక్కటై వార్డులు పంచుకున్నది.. దోచుకునేందుకే తప్ప అభివృద్ధికి కాదన్నారు. అభివృద్ధి బిఆర్ఎస్ కు పట్టం కట్టి.. అరాచక కాంగ్రెస్ కు బుద్దిచెప్పాలి అని ఓటర్లకు పిలుపునిచ్చారు. 48 వార్డుల్లో కారు పార్టీ అభ్యర్థులు బలంగా ఉన్నారు భారీ మెజార్టీతో మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కొత్తగా అభివృద్ధి మాట దేవుడెరుగు.. ఉన్న చెట్లకు నీళ్లుపోసే దిక్కు లేకుండా పోయిందన్నారు.సిపిఎం, సిపిఐ పార్టీ లు బి ఆర్ఎస్ సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గులాబీ పార్టీ పట్టణ అధ్యక్షులు సవరల సత్యనారాయణ. మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమళ్ళ అన్నపూర్ణ. మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్. పుట్ట కిషోర్. రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వర్లు. ఉప్పల ఆనంద్. గుర్రం సత్యనారాయణ రెడ్డి. బూర బాల సైదులు. కటికం శ్రీనివాస్ గౌడ్. మాజీ కౌన్సిలర్ భాష. కక్కిరేణి నాగయ్య. ముదిరెడ్డి అనిల్. కోడి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు
# పోలీస్ పటిష్ట చర్యలు

మొదటి పేజీ తరువాయి

చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాన కలిగి ఉండాలని, ఎన్నికల రోజు. కౌంటింగ్ రోజున.ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. విజేత ర్యాలీలపై ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం తీసుకుంటున్న చర్యలు, భద్రత పరమైన అంశాల గురించి, బందోబస్తు ఏర్పాట్లు గురించి, పోలింగ్ సామాగ్రి భద్రత, స్ట్రాంగ్ రూమ్ ల భద్రత, గత ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడ్డ వారిపై చర్యలు, ప్రలోభాల నివారణ, చెక్ పోస్ట్ లలో తనిఖీల గురించి ఎస్పి నరసింహ ఐపిఎస్ వివరించారు. మద్యం అమ్మకాలు పై నిఘా ఉంచి కేసులు నమోదు చేసినట్లు డిజిపి దృష్టికి తీసుకొచ్చారు.నామినేషన్ దశ నుంచి పోలింగ్, కౌంటింగ్, ఫలితాల అనంతరం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. విజయోత్సవ ర్యాలీలు నిర్వహణకు అనుమతులు ఇవ్వడంలేదు అని, భానాసంచా, డీజే లపై నిషేధం ఉన్నదని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడీ, డీఎస్పీలు ప్రసన్న కుమార్, శ్రీనివాస్ రెడ్డి, సీఐలు వెంకటయ్య, రామారావు, ఎలక్షన్ సెల్ ఎస్ఐ లు రాంబాబు, అనిల్ రెడ్డి, పోలీస్ ఐటి కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## కోదాడలో 3 వార్డులు ఏకగ్రీవం

మొదటి పేజీ తరువాయి

నిర్వహిస్తున్నారు. గెలిచిన కౌన్సిలర్ల నివాసాలకి వెళ్లి పుష్పగుచ్చాలు అందజేసి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి ల ఆశీస్సులు, స్థానిక నాయకుల సహకారం తో ఏక గ్రీవంగా ఎన్నికయ్యానని తెలిపారు. వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. మా మీద నమ్మకంతో మా వినామమస్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## బిఆర్ఎస్ బిజెపి నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు

సూర్యాపేట ఫిబ్రవరి 03 (మనం ప్రతినిధి) : మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని 22వ వార్డుకు చెందిన బిజెపి బిఆర్ఎస్ ఇతర పార్టీల చెందిన సుమారు 200 మంది నాయకులు కార్యకర్తలు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ అభ్యర్థి ఎల్గూరి అలివేలు చంటిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై పార్టీలో చేరారని సూర్యాపేటలో రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి. కొప్పుల వేనారెడ్డి పోతు భాస్కర్. సహకారంతో వార్డును. మరింత అభివృద్ధి చేస్తానని. అర్హులైన అందరికి సంక్షేమ పథకం అందాల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కచ్చితంగా 22 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు వార్డు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ సీనియర్ నాయకులు. మోర వెంకన్న. పిట్టల లింగయ్య. తోట శంకర్. పరమేష్ గుండెపురి సైదులు. ప్రసాదు శంకర్.



## మున్సిపాలిటీ ఎన్నికల్లో బరిలో ఇద్దరు జనసేన అభ్యర్థులు

తిరుమలగిరి (మనం న్యూస్) : తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల బరిలో జనసేన పార్టీ నుంచి ఇద్దరు కౌన్సిలర్ అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ తమకు ఈ అవకాశం కల్పించి బీ--ఫాం అందించిన సతీష్ రెడ్డికి, రాష్ట్ర నాయకత్వానికి, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజున పార్టీ బీ--ఫాం జత చేయడం జరిగిందని పేర్కొన్నారు. 5వ వార్డులో గిలకత్తుల వెంకన్న గౌడ్, 13వ వార్డులో గంట వనజ--లక్ష్మణ్ జనసేన అభ్యర్థులుగా బరిలో ఉన్నట్లు తెలిపారు. తమకు ప్రజలు అవకాశం కల్పించి ఆశీర్వదిస్తే వార్డుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని చెప్పారు.

## గ్రామాల్లో ఉపాధిహామీ పనులు గుర్తించాలి

చిలుకూరు, ఫిబ్రవరి 3 (మనం న్యూస్): గ్రామ పంచాయితీ కార్యదర్శులు గ్రామాల్లో ఉపాధిహామీ పనులను గుర్తించి కూలీలకు పని దినాలు కల్పించాలని ఎంపీడీవో గిరిబాబు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయితీ కార్యదర్శులు, ఉపాధిహామీ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో పనులపై గ్రామాల్లో రైతులు తెలియజేసి పథకాలు సద్వినియోగం చేసుకోనే అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ప్రజలకు కనీస మౌళిక సదుపాయాలపై దృష్టి సారించాలని, రానున్న ఎండా కాలంలో మంచినీటి సమస్య లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ముక్కపాటి నరసింహారావు, ఉపాధిహామీ ఈసీ ప్రసాద్, టీఏలు, గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ 31వ వార్డులో అంబరాన్ని అంటుతున్న సంబరాలు

### కౌన్సిలర్ అభ్యర్థిగా కుసుమా బాబు ఏకగ్రీవం

### కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆనందోత్సవాలు

### అందరి సహకారంతో పోటీ లేకుండా ఎన్నిక : బాబు



కోదాడ, ఫిబ్రవరి 03(మనం న్యూస్): పట్టణ పరిధిలోని 31 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వార్డులో అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహిస్తున్నారు. కుసుమ బాబు నివాసానికి వెళ్లి పుష్పగుచ్చాలు అందజేసే మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా కుసుమా బాబు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి ల ఆశీస్సులు, స్థానిక నాయకుల సహకారం తో ఏక గ్రీవంగా ఎన్నికయ్యనని తెలిపారు.

# కొనసాగుతున్న లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర

### జాతరలో మిడిసిన మెట్ల శివరాం సహకారంతో అన్న ప్రసాద వితరణ

### ప్రారంభమైన కోలాట పోటీలు




పెన్ పహాడ్, ఫిబ్రవరి 03(మనం న్యూస్): మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర భక్తుల రాకతో కొనసాగుతుంది మూడవ రోజుకు చేరుకున్న జాతర సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద దాత గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన బాలాజీ శ్రీ శివగణేష్ ధాన్యం కొనుగోలు కేంద్రం, యజమాని మిడిసినమెట్ల శివరాం సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయనతో కలిసి సర్పంచ్ వరికల్లు పద్మ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ రణబోతు శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ కీర్తి యలమంచయ్య గౌడ్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరకు వివిధ ప్రాంతాల నుండి విచ్చేస్తున్న భక్తులకు అన్న ప్రసాద వితరణను ఏర్పాటు చేసి చేయూతనందించిన దాత శివరాంకు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం రాష్ట్రస్థాయి కోలాట పోటీలు ప్రారంభించారు. జాతర పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు నేడు రాష్ట్రస్థాయి ఇన్విటేషన్ కబడ్డీ క్రీడలు, ట్రాక్టర్ రివర్స్ పోటీలు సాయంత్రం చిన్న సీతారాం తండాలో అమ్మవారి ఊరేగింపు ఉంటుందని తెలియజేశారు ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయ్యాలని కోరారు ఆలయానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న గౌడ్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమాలలో ఉప సర్పంచ్ దేవవరం ప్రభాకర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యడ్ల వెంకటరెడ్డి, కంచర్ల లక్ష్మారెడ్డి, నర్సిరెడ్డి, సంతోష్ రెడ్డి, కోలాట పోటీల దాతలు పోతుగంటి మల్లికార్జున్, మామిడి కృష్ణ , మోదుగు గోపిరెడ్డి, కీర్తి రమేష్ గౌడ్, డాక్టర్ ధరావత్ రవీందర్ నాయక్, వార్డు మెంబర్లు వరికల్లు ప్రవీణ్, గొట్టిపర్తి గోపయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు కంచర్ల లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులు గొట్టిపర్తి మధు (ఆర్.ఎం.పి), అనంతుల ఆంజనేయులు, గొట్టిపర్తి ఆంజనేయులు, వెంకటేష్,గోవిందు,జాల సైదులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలి




కోదాడ, ఫిబ్రవరి 03(మనం న్యూస్): యువత విద్య సాంకేతిక ప్రగతిలో రాణిస్తూ ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని మై హోమ్ రిటైర్డ్ అసిస్టెంట్ మేనేజర్ కే సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని కెఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో ప్లేస్మెంట్ సెల్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు నైపుణ్య అవకాశాలు అనే అంశంపై నిర్వహించిన సెమినార్ లో ఆయన పాల్గొని మాట్లాడు తూ నేటి పోటీ ప్రపంచంలో మెరుగైన ప్రతిభ తోనే రాణించేందుకు అవకాశం ఉందని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు చెబుతున్న పాఠాలను శ్రద్ధగా విని సొంతంగా విద్యార్థులు నోట్స్ ప్రిపేర్ చేసుకొని పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలన్నారు. తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని డబ్బులు పొదుపుగా వాడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదసరాణీ, ప్లేస్మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ జి సైదులు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చందా అప్పారావు, కే సైదులు, టి రాజు, ఇతర అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థుల ఇంటింటి ప్రచారం



తిరుమలగిరి ఫిబ్రవరి 3 (మనం న్యూస్) : తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 3వ,4వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కందుకూరి లక్ష్మయ్య, ముద్రబోయిన పూలమ్మ ఉప్పలయ్య మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డు సమస్యలపై అవగాహనతో అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇస్తూ ఓటర్లను వేడుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీ ఏర్పడి అభివృద్ధి కరవైందని, అవినీతిమయ పాలన సాగిందని ఆరోపించారు. ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# ఆశా వర్కర్లకు కనీస వేతనం 26 వేలుఇవ్వాలి : సిఐటియు



చండూరు ఫిబ్రవరి 3(మనం న్యూస్) : ఆశా వర్కర్లకు కనీస వేతనం నెలకు 26 వేలు ఇవ్వాలని, ఆశా వర్కర్ల కు లెప్రసీ సర్వే, ఎన్నికల డ్యూటీలు, సబ్ సెంటర్ డ్యూటీలు రద్దుచేసి పని భారం వెంటనే తగ్గించాలనిసిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ అన్నారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలో ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మె నోటీసును మండల వైద్యాధికారికి బ్లెస్సి మేడంకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆశా వర్కర్లు ప్రజలకు సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నికలకు డ్యూటీలు వేయడం, బి ఎల్ ఓ డ్యూటీలు వేయడం వంటి అదనపు పనులతో వేధిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఆశ వర్కర్ల లెప్రసీ సర్వే బిల్లులు పెండింగ్లో ఉన్నాయని తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు , రైతులకు , వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు . కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్స్ ఝాన్సీ, విజయ కుమారి, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు నీల జ్యోతి, కట్ట పద్మ, కొంక లక్ష్మి, గంట వరలక్ష్మి, రాణి, మాధవి, సుమలత తదితరులు పాల్గొన్నారు.



# బాధితుల వద్దే ఎఫ్ఐఆర్ నమోదు

సూర్యాపేట ఫిబ్రవరి 03 (మనం ప్రతినిధి). సూర్యాపేట రూరల్ మండల పరిధిలోని బాలెంల గ్రామానికి చెందిన దొంతరబోయిన వెంకన్న కుటుంబ సభ్యులతో కలిసి ఆటో లో ప్రయాణిస్తుండగా సూర్యాపేట పట్టణం లో జాతీయ రహదారిపై కొత్త వ్యవసాయ మార్కెట్ కు వెళ్ళే జంక్షన్ వద్ద ఆటో-కారు రోడ్డు ప్రమాదం జరిగి గాయాలైనాయి. అంబులెన్స్ ద్వారా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగినది. దీనిపై డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న సూర్యాపేట 2వ పట్టణ ఎస్ఐ శివ తేజ పోలీసు సిబ్బందితో కలిసి సంఘట స్థలం పరిశీలించారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న బాధితుల వద్దకు వెళ్ళి వారి నుండి పిర్యాదు స్వీకరించి పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య ఆదేశాల మేరకు ఎస్ఐ శివ తేజ అక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగినదని. ఎఫ్ఐఆర్ ప్రతిని బాధితులకు అందజేయడం జరిగినది. ఈ రోడ్డు ప్రమాద ఘటనలో వెంకన్న తో సహా 4 గురు కుటుంబ సభ్యులకు గాయాలయ్యాయి. ఇంటివద్ద నుండే ఎఫ్ఐఆర్ కార్యక్రమం ద్వారా బాధితులకు సత్వర పోలీసు సేవలు అందిస్తున్నాము అని ఎస్ఐ శివతేజ స్పష్టం చేశారు.




# బిఆర్ఎస్ కార్పోరేటర్ అభ్యర్థులకు బీఫాంలో అందజేత

**అందజేసిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి ,**
**మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**



నల్లగొండ-ఫిబ్రవరి 3 (మనం న్యూస్) : కేబిఆర్ క్యాంపు కార్యాలయంలో నల్లగొండ నగర పాలక సంస్థ కార్పోరేటర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు శాసనమండలి సభ్యులు మంకెన కోటి రెడ్డి , నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి బీఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం 48 డివిజన్లకు గాను ఒక డివిజన్ సిపిఎం పార్టీకి పోను మిగతా 47 డివిజన్ లలో యువకులకు కొత్తవారికి పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్నవారికి అధిక ప్రాధాన్యమివ్వడం జరిగిందని ఈ అవకాశాన్ని వినియోగించుకొని అభ్యర్థులందరూ ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారం నిర్వహించాలని కోరారు. నల్లగొండ నగరంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు మంచి అవకాశం ఉందని నల్లగొండకు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఇంటింటికి తిరిగి ఓటు అభ్యర్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చకిలం అనిల్ కుమార్, నల్లగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్ మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి, అభిమన్యు శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, సింగం రామ్మోహన్,లతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# దూపహాడ్ గ్రామ అభివృద్ధికి కృషి

**- సర్పంచ్ కమలమ్మ సైదులు**

పెన్ పహాడ్ ఫిబ్రవరి 03 (మనం న్యూస్):మండలంలోని దూపహాడ్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ నన్నేపంగ కమలమ్మ సైదులు అన్నారు మంగళవారం గ్రామంలో విద్యుత్ స్తంభాలకు వీధిలైట్లను ఏర్పాటు చేయించి మాట్లాడారు గ్రామంలో రాత్రి వేళల్లో కూడా రహదారులు స్పష్టంగా కనిపించడం కోసం ప్రజల సౌకర్యార్థం వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు అంతేకాకుండా గ్రామస్తులు కోతులతో పడుతున్న ఇబ్బందులను గ్రహించి ఇటీవల కోతుల బెడద నివారణకు కొండముచ్చును కొనుగోలు చేసి గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద ఉంచడం జరిగిందని గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉపసర్పంచ్ ఆర్తి నరేష్,వార్డ్ సభ్యులు నేమానందం వీరబాబు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మేకల మధుసూదన్,గ్రామస్థులు గోకని నర్సింహారావు, మామిడి జానకిరాములు,కుమ్మరి సైదమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది, సైదులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు స్థానాల్లో సిపిఎం పోటీ



సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 03, మనం న్యూస్: సూర్యాపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో సిపిఎం పార్టీ మూడు స్థానాల్లో పోటీ చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి తెలిపారు. మంగళవారం పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎం వి ఎన్ భవన్లో బీ ఫారాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలపై అలుపెరగని ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సూర్యాపేటలో రోడ్లు మురుకల నిర్మాణం మౌలిక సదుపాయాలు కల్పించాలంటే పోరాడే వారిని కౌన్సిలర్లుగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పేదల ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు వంటి సమస్యలపై నికరంగా సిపిఎం అనేక ఉద్యమాలు చేసిందని తెలిపారు. 7వ వార్డులో మామిడి సుందరయ్య, 18వ వార్డులో బత్తుల వెంకన్న, 24వ వార్డులో వల్లపు దాస్ సాయికుమార్ కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని తెలిపారు. ధన బలానికి ప్రజా బలానికి మధ్య జరుగుతున్న పోటీల్లో ప్రజల కోసం పని చేసే సిపిఎం అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# అన్ని పోలింగ్ స్టేషన్లకు సిబ్బంది కేటాయింపు

**పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి**

**రాండమైజేషన్ చాలా ముఖ్యమైనది**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



నలగొండ–ఫిబ్రవరి 3( మనం ప్రతినిధి) : మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బంది కేటాయింపులో భాగంగా రెండవ రాండమైజేషన్ ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్ జిల్లా ఎన్నికల పరిశీలకులు జి. రమేష్ సమక్షంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జిల్లాలోని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ,నందికొండ, చండూర్, చిట్యాల, దేవరకొండ, హాలియా, మిర్యాలగూడ మున్సిపాలిటీల పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లకు అవసరమైన పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని మున్సిపాలిటీ లలోమొత్తం 162 వార్డులు, 475 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 20 శాతం రిజర్వుతో కలిపి ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక పి ఓ,ఒక ఏ పి ఓ,ఇతర పి ఓ ల చొప్పున మొత్తం 1713 మంది పోలింగ్ సిబ్బందిని రెండవ రాండమైజేషన్ ద్వారా కేటాయించినట్లు తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాండమైజేషన్ విధానం అత్యంత కీలకమని అన్నారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, హాజరయ్యారు.




# ప్రజల విశ్వాసమే విజయానికి నాంది

మిర్యాలగూడ ఫిబ్రవరి 03 (మనం న్యూస్) : మిర్యాలగూడ మున్సిపాలిటీలో గడిచిన 10 ఏళ్లలో ఎంతో అభివృద్ధి చేశాం... ఆ ఫలాలన్నీ ఇప్పుడు ప్రజల ముందు కనిపిస్తున్నాయి... ప్రత్యర్థి పార్టీలకు లొంగకుండా ప్రజల విశ్వాసాన్ని పొందుతూ... ప్రచారంలో ముందుకు సాగాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం పార్టీ అభ్యర్థులకు బీఫామ్స్ అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. పార్టీ శ్రేణులు సమిష్టి కృషితో శ్రమించి అభ్యర్థులకు ఘనవిజయం అందించాలని కోరారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ విజయానికి బాటలు వేసుకోవాలని సూచించారు. మొదటిసారి ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థులతో పాటు... అనుభవం కలిగిన వ్యక్తులు ఎన్నికల బరిలో ఉన్నారని చెప్పారు. ప్రజలకు ఎంతో సన్నిహితంగా మెలుగుతూ వచ్చిన అభ్యర్థులు వారికి మరింత చేరువ అయ్యేందుకు కలిసి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని, ప్రజా ప్రతినిధులుగా గెలవాలని ఆకాంక్షించారు. ఏ ఇంటికి వెళ్లినా తమ కుటుంబ సభ్యులు వచ్చారన్న భరోసాను, సంతోషాన్ని ఇవ్వగలిగినప్పుడే విజయం సొంతం అవుతుందన్నారు. వార్డులకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు తమవంతుగా అవసరమైన సహకారాన్ని అన్నివేళలా అందిస్తామని చెప్పారు. గులాబీ జెండాను ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిట్టిబాబు నాయక్, నల్లమోతు సిద్దార్థ, దుర్గంపూడి నారాయణరెడ్డి, హతిరాం నాయక్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదులు యాదవ్, కట్టా మల్లేష్ గౌడ్, చౌగాని బిక్షం గౌడ్, బాలాజీ నాయక్, కుర్ర శ్రీను నాయక్, అశోక్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ బంటు శ్రీనివాస్, పోకల రాజు, జొన్నలగడ్డ రంగారెడ్డి, చిర్ర మల్లయ్య, సుధాకర్ రెడ్డి, పేరాల కృపాకర్ రావు పాల్గొన్నారు.

# సీఎం సభను సక్సెస్ చేయాలి

**జన సమీకరణకు ఏర్పాట్లు**

**సీఎం సభ ఇంచార్జ్, అచ్చంపేట**

**ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ**



మిర్యాలగూడ ఫిబ్రవరి 03 (మనం న్యూస్) : నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధి గూడూరు శివారులో బుధవారం జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను సక్సెస్ చేయాలని సీఎం బహిరంగ సభ ప్రోగ్రాం ఇంచార్జ్, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ పార్టీ శ్రేణులను, ప్రజలను కోరారు. బుధవారం సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్న సభకు సంబంధించిన ఏర్పాట్ల పరిశీలన అనంతరం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, తెలంగాణ టూరిజం శాఖ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సభకు రూరల్ ఏరియా నుంచి సుమారు 30 నుంచి 35 వేల మంది హాజరుకానున్నట్లు చెప్పారు. సుమారు 1000 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. దామరచర్ల, అడవిదేవులపల్లి ఏరియాలో అవసరమైన అభివృద్ధికి సీఎం ఎదుట ప్రతిపాదనలు ఉంచనున్నట్లు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తెలిపారు.

**ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో పటిష్ట భద్రత**

మిర్యాలగూడలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో సభా ప్రాంగణం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. హెలిప్యాడ్, సభా ప్రాంగణం, వీఐపీ పార్కింగ్, పబ్లిక్ పార్కింగ్ ప్రాంతాలు, రాకపోకల మార్గాలను స్వయంగా పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. సీఎం పర్యటనలో భాగంగా బందోబస్తు నిర్వహణకు ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 10 మంది డీఎస్పీలు, 40 మంది సీఐలు, 130 మంది ఎస్సైలు ఇతర పోలీస్ సిబ్బందితో కలిపి మొత్తం సుమారు 1500 మంది పోలీస్ బలగాన్ని నియమించినట్లు తెలిపారు.

**వేదిక వరకు కట్టుదిట్టమైన భద్రత**

హెలిప్యాడ్ నుంచి కాన్వాయ్ ద్వారా పబ్లిక్ మీటింగ్ వేదికకు చేరుకునే వరకు భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తూ రోడ్ ఓపెనింగ్ పార్టీలు, రూఫ్ టాప్ సెంట్రీలు, పెట్రోలింగ్ టీములు, పికెటింగ్, ట్రాఫిక్ డైవర్షన్, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, క్విక్ రెస్పాన్స్ టీములు, పార్కింగ్ బందోబస్తు వంటి ఏర్పాట్లు చేపట్టి, మొత్తం ప్రాంతాన్ని సెక్టార్లుగా విభజించి ఆయా సెక్టార్లకు డీఎస్పీలను ఇన్‌చార్జీలుగా నియమించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పబ్లిక్ మీటింగ్‌కు హాజరయ్యే ప్రజలకు, వీఐపీలకు ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలను కేటాయించి, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రవేశ మార్గాలు, నిష్క్రమణ మార్గాలను సక్రమంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ట్రాఫిక్ డైవర్షన్ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ సూచనలు చేస్తూ, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని, సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పార్కింగ్ మరియు ట్రాఫిక్ డైవర్షన్ విధుల్లో ఉన్న సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా చూడాలని, సభ పూర్తయ్యే వరకు నిరంతరంగా పటిష్ట భద్రత కల్పించాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాదు నుంచి మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమై 3.30 గంటలకు నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని గూడూరు శివారులోని సభ వద్దకు చేరుకోనున్నారు. 3.35 నుంచి 3.50 వరకు లోకల్ కార్యక్రమాల్లో అదేవిధంగా 3.55 నుంచి 4.40 వరకు 45 నిమిషాల పాటు బహిరంగ సభ ఉంటుంది. మీటింగ్ అనంతరం 5.35 తిరుగు పయనం కానున్నారు.



# మనం న్యూస్ కథనాలకు స్పందించిన అధికారులు

**కోళ్ల షెడ్ నిర్మాణ పనులు నిలిపివేయాలని నోటీసులు**

**అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చట్టం ప్రకారం చర్యలు**

మనం న్యూస్, ఫిబ్రవరి 03(మర్రిగూడ ): మర్రిగూడ మండలంలోని దామెర భీమనపల్లి గ్రామంలో అనుమతులు లేకుండా కోళ్ల ఫారంల నిర్మాణాలు 581 సర్వే నెంబర్ లో చేపడుతున్నారు. ఇటీవలే మనం న్యూస్ లో ప్రస్తుతమైన "కోళ్ల ఫారంల నిర్మాణాలు నిలిపి వేయాలి" అనే వరుస కథనాలకు అధికారులు స్పందించారు. సంబంధిత యజమానికి కోళ్ల షెడ్ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని ఉన్నత అధికారుల సూచన మేరకు నోటీసులు జారీ చేశారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చట్టం ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని దామెర భీమనపల్లి ఇంచార్జి కార్యదర్శి రాకేష్ సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపటాలన్న పర్మిషన్ తీసుకోవాలని ఆయన సూచించారు.

**గ్రామ ప్రజలు రోగాల బారిన పడకుండా కాపాడాలి : వెంకన్న యాదవ్**



దామెర భీమన పల్లి గ్రామ ప్రజలు రోగాల బారిన పడకుండా అధికారులు కాపాడాలని టిడిపి మండల అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ అన్నారు. ఇప్పటికే ఉన్న కోళ్ల షెడ్లతో నానా అవస్థలు పడుతున్నామని దోమలు,ఈగలతో పలు రకాల వ్యాధులు దరి చేరే ప్రమాదం ఉందని సంబంధిత అధికారులు అనుమతులు ఇవ్వొద్దని ఆయన అన్నారు.

# దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**అభివృద్ధి కావాలంటే హస్తం పార్టీని ఆశీర్వదించండి : ఎమ్మెల్యే బాలు నాయక్**

**దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పున్నా శైలజ వెంకటేష్ ఖరారు: ఎమ్మెల్యే బాలు నాయక్**



దేవరకొండ మనం న్యూస్ ఫిబ్రవరి 03 : మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. దేవరకొండ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే బాలు నాయక్ కీలక ప్రకటన చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల అభిప్రాయాలు మరియు సర్వే రిపోర్టుల ఆధారంగానే పున్నా శైలజ వెంకటేష్‌ను మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా ఖరారు చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై వేటు తప్పదని హెచ్చరించారు. ఇప్పటికే కొందరిని పార్టీ నుండి తొలగించినట్లు స్పష్టం చేశారు. బీ-ఫామ్ పొందిన అధికారిక అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవరకొండను సమగ్రంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పార్టీ బీ--ఫారాలను అందజేసి, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను గడపగడపకు తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన దృష్టికోణంతో ముందుకు సాగుతోందని, ప్రజల ఆశీర్వాదాలతో ఈ ఎన్నికల్లో అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులందరూ సమన్వయంతో పనిచేసి ప్రజల మద్దతు పొందాలని ఆకాంక్షించారు. దేవరకొండ మున్సిపాలిటీలో వందశాతం కాంగ్రెస్ అభ్యర్థులే గెలుస్తారు. దేవరకొండలో తప్పకుండా చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటాం. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఎలాగైతే కష్టపడి కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చారో, అదేవిధంగా ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలి అని అన్నారు. మున్సిపాలిటీలకు ఇచ్చే ప్రతి హామీని నెరవేర్చి, అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది.

వార్డు సభ్యుల పేర్లు:- 1.పొన్నబోయిన భూదేవి- సైదులు, 2. అంకూరి శివ ప్రసాద్, 3.అంకురి సుమలత - రాజేష్, 4.మహ్మద్ రయీస్ 5.గోవిందు పద్మ - జగతయ్య, 6.యండి. యూనుస్, 7.హన్మంతు సాయి చంద్ర గౌడ్, 8.కేతావత్ అజయ్, 9.నలగాసు మంగ - విజయ్ యాదవ్, 10.గుద్దేటి మాధవి - సత్యనారాయణ, 11.షేక్ నవీద్, 12.బిజిలి అంకులమ్మ - యాదయ్య, 13.పులిజాల చందన- ఆదిత్య, 14.గాజుల సావిత్రి - మురళి, 15.జువేరియా తబస్సుం - మహమ్మద్ నవాజ్ అహ్మద్, 16.ముడావత్ జయప్రకాష్(జేపీ), 17.ఏకుల కరుణాకర్, 18.ఉప్పల శ్రీనివాసులు, 20.పున్న శైలజ వెంకటేశ్వర్లు (చైర్ పర్సన్ అభ్యర్థి), ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మున్సిపల్ ఎన్నికల బరిలో అభ్యర్థుల ఖరారు

**ముగిసిన నామినేషన్ల ఉప సంహరణ ఘట్టం**

**జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో 615 మంది అభ్యర్థులు పోటికి సిద్ధం**

సూర్యాపేట ఫిబ్రవరి 03 (మనం ప్రతినిధి) : ప్రస్తుతం జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల ఉప సంహరణ ఘట్టం చివరి రోజు మంగళవారం ముగిసింది. ఇందుకోసం అన్ని పార్టీల నేతలు తర్జన బర్జన నడుమ రెబల్ అభ్యర్థులను బుజ్జగిస్తూ తాము అనుకున్న అభ్యర్థులకు బీ ఫారాలను అందజేశారు. ఆయా వార్డుల్లో బరిలో నిలిచేందుకు ఉన్న ఆశావహుల నామినేషన్లను ఉప సంహరణ చేయించేందుకు ఆయా పార్టీల నేతలు చర్చలు జరిపి పార్టీ అభ్యర్థులను చివరిగా ఖరారు చేశారు. ఇందులో భాగంగా నేటితో జిల్లా వ్యాప్తంగా బరిలో నిలిచే అభ్యర్థుల లెక్క తేలింది. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఐదు మున్సిపాలిటీలో 615 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు గణాంకాలు చెపుతున్నాయి. సూర్యాపేట మున్సిపాలిటీ 262, కోదాడ 130.హుజూర్ నగర్ 111, నేరేడుచర్ల 54,తిరుమలగిరి 56 మంది ఎన్నికల బరిలో నిలవగా కాంగ్రెస్ పార్టీ తరుపున 137, బిఆర్ఎస్ 138,బీజేపీ 115,సిపిఎం 9 ,సీపీఐ 4,జనసేన 28,ఆమ్ ఆద్మీ 2,ఫార్వర్డ్ బ్లాక్ 2, గుర్తింపు పొందిన పార్టీలు, స్వతంత్రులు కలిసి మొత్తం 180 మంది బరిలో నిలిచారు.



## ఆర్థిక సాయం అందజేత

రామన్నపేట,ఫిబ్రవరి 3 (మనం న్యూస్) : మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన శివగల్ల నరసమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న, గ్రామ సర్పంచ్ గర్దాసు విక్రం,నాయకులు సింగన బోయిన గణేష్ నరసింహ మృతదేహాన్ని సందర్శించి పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం సింగన బోయిన గణేష్ వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. వీరి వెంట ఉప సర్పంచ్ నల్ల జయసుధ, పుట్టల లక్ష్మమ్మ, కాటేపల్లి యాదయ్య, మందడి సాగర్ రెడ్డి, రాస వెంకటేశం, సింగనబోయిన జంగయ్య, సింగన బోయిన సత్యనారాయణ, యాదయ్య సురేష్, మల్లేష్ ,కరుణాకర్ మల్లయ్య, రమేష్

## బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి

చండూరు ఫిబ్రవరి 3 (మనం న్యూస్) : బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు అంబేద్కర్ కాలనీకి చెందిన యువకులు మంగళవారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూ సుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ఎన్నికల సమన్వయకర్త గోపగాని వెంకట్ నారాయణ గౌడ్ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్త పాటి సతీష్, రెండవ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి అన్నె పర్తి శేఖర్, బోయపల్లి అనంత కుమార్ గౌడ్, బి ఆర్ఎస్ నాయకులు ఎత్తపు మధుసూదన్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## రామన్నపేటలో ఖబ్రస్తాన్ శుభ్రం

రామన్నపేట, ఫిబ్రవరి 3(మనం న్యూస్) : రామన్నపేట పట్టణంలో షభీ బరాత్ సంర్భంగా రామన్నపేటలోని కబ్రా స్థాన్ పరిసరాలు శుభ్రం చేశారు. ఈకార్యక్రమంలో రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరికసత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, ఉప సర్పంచ్ మోటి రమేష్, వార్డు సభ్యులు మోటే మహేష్, నాయకులు బండ లింగస్వామి,ఎండి,వాహిద్,ఎండి,అక్రం, ఎండి, నాసర్, ఎండి, అజార్ తదితరులు పాల్గొన్నారు.



## టెన్త్ విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్

రామన్నపేట, ఫిబ్రవరి 3(మనం న్యూస్) : మండలంలో ని ఇంద్రపాల్ నగరంలో సాక్షి యాజమాన్యం వై,ఎస్,జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణా లో ఎస్ ఎస్ సీ విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్న.స్టడీ మెటీరియల్ ని స్థానిక ప్రభుత్వపాఠశాల లో సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ చేతుల మీదుగా విద్యార్థులకు,సాక్షి దినపత్రిక విలేకరి కనతాల శ్రీధర్ రెడ్డి అందజేశారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## చలో పార్లమెంట్ తరలిన శ్రేణులు

నల్లగొండ-- ఫిబ్రవరి 3 (మనం న్యూస్ ) : ఆల్ ఇండియా జాక్టో ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5 చలో పార్లమెంట్ కార్యక్రమంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాలో పాల్గొనుటకు నల్లగొండ జిల్లా నుండి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా, మండలాల శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఆ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజశేఖర్ రెడ్డి గారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సీపీస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పున రుద్ధరించాలి అన్నారు. సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయించాలి అన్నారు.ఏన్ ఈ పి 2020 రద్దు చేయాలి అన్నారు. ఎస్జీటీలకు ఓటు హక్కు కనిపించాలి అనే ముఖ్యమైన డిమాండ్ల పరిష్కారం కొరకు దేశవ్యాప్తంగా అనేక ఉపాధ్యాయ సంఘాలు కలిసి ఆల్ ఇండియా జాక్టోగా ఏర్పడి ఈ ధర్నాలు నిర్వహిస్తున్నాయి. నల్లగొండ జిల్లా నుంచి ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఢిల్లీలో ఫిబ్రవరి 5న జంతర్ మంతర్ వద్దజరిగే ధర్నా ని విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బక్క శ్రీనివాసా చారి, పెరుమాళ్ళ వెంకటేశం అన్నారు.

